www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 324 | పేజీలు : 5 | వెల : 1

Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | శనివారం 03-08-2024

MHR TV
www. mhrtv.com



## జీఎస్డీపీ 16 శాతం పెరుగుదల

- రెవెన్యూ రాబడులు 25 శాతం ఇంక్రీజ్
- సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లు
- 2022-23లో రుణాలు, అడ్వాన్స్ లు 150 శాతం పెరిగాయి
- ఏపీ నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదు
- దళితబంధు, రుణమాఫీ లకు కేటాయింపుల్లో భారీగా ఖర్చు చేయలేదు
- గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదిక

2



# టీచర్ల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు

- ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతాం
- ఉపాధ్యాయులంతా సహకరిస్తారనే నమ్ముతున్నా
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత మీరు తీసుకోవాలి
- బడ్జెట్‌లో విద్యా శాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో టీచర్లతో ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్ ఆగస్టు 2, (ప్రజాస్వరం):** తెలంగాణ భవిష్యత్తు ప్రభుత్వ టీచర్ల చేతుల్లోనే ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను సమున్నతంగా తీర్చిదిద్దాలని ప్రజాప్రభుత్వం సంకల్పం తీసుకుందని, విద్యా వ్యవస్థలో మార్పు అనే యజ్ఞానికి ఉపాధ్యాయులంతా సహకరిస్తారనే విశ్వాసం తనకు ఉందని సీఎం చెప్పారు. దశాబ్దాల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35వేల మంది టీచర్లకు ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా టీచర్లతో ముఖ్యమంత్రి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మిగతా 2 లో..

## క్రీడాభివృద్ధికి పెద్దపీట

- హైదరాబాద్‌కు మరో అంతర్జాతీయ స్టేడియం
- త్వరలో రాష్ట్ర క్రీడా విధానంపై స్పోర్ట్స్ పాలసీ
- మండల కేంద్రాల్లోనూ స్టేడియాలు నిర్మిస్తాం

5


హైదరాబాద్‌లో టీచర్లతో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

విలేకరులు కావలెను
ప్రజాస్వరం
పదిహేడు సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో విశిష్ట సేవలందిస్తూ అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజాస్వరం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్ చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
సెల్ : 800 860 9999



## నాపై ఈడీ దాడులు

- సోదాలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం ఉంది
- చాయ్, బిస్కెట్లతో ఆహ్వానిస్తాను
- నా చక్రవ్యూహ ప్రసంగం కొంతమందికి నచ్చలేదు
- ఎంపీ, లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ

**ఢిల్లీ, ఆగస్టు 2:** ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈడీ తనపై సోదాలకు సిద్ధమవుతోందని కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. సాధారణంగానే ప్రతి ఇద్దరిలో ఒకరికి నా చక్రవ్యూహం ప్రసంగం నచ్చలేదు. నాపై సోదాలకు సిద్ధమవుతున్నట్లు ఈడీలో పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులు తెలిపారు. చాయ్, బిస్కెట్లతో వారిని ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉన్నా అని రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు.


అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి కేటీఆర్

# మరిన్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు కావాలి


- అత్యాచార, సైబర్ క్రైమ్ బాధితులకు సత్వర న్యాయం చేయాలి
- దోషులకు త్వరగా శిక్షలు విధించాలి
- సైబర్ క్రైమ్‌లో ఖాళీగా ఉన్న పోస్టులు త్వరగా భర్తీ చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్


**హైదరాబాద్ ఆగస్టు 2 (ప్రజాస్వరం) :** అత్యాచారాలు, సైబర్ క్రైమ్ పై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అత్యాచారాలు చేసిన వారికి త్వరగా శిక్ష పడాలని, బాధితులకు త్వరగా న్యాయం జరుగుతుందనే భరోసా ఇవ్వాలన్నారు. శాసనసభలో సివిల్ కోర్టుల సవరణ బిల్లును మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారు. సివిల్ కోర్టుల సవరణ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. సైబర్ క్రైమ్ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు త్వరగా భర్తీ చేయాలని, కేంద్ర చట్టాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం తన వైఖరి చెప్పాలని నిలదీశారు. భావవ్యక్తీకరణ మిగతా 2 లో..

## పీఆర్సీకి మోక్షమెప్పుడు..?

- గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు
- న్యూ పెన్షన్ స్కీం స్థానంలో పాత పెన్షన్ ను కొనసాగిస్తామన్నారు
- సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించెదెన్నడు..?
- మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఎప్పటి నుంచి ఇస్తారు
- సీఎం రేవంత్ కు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

2






బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

- ప్రభుత్వం ఏక పక్షంగా వ్యవహరించింది
- స్థానిక సంస్థల నిర్వీర్యానికి కుట్ర
- నిపుణులు, ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకోలేదు
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

2

## గ్రేటర్ విస్తరణకు మేం వ్యతిరేకం




## ఇన్‌టెల్‌లో 15వేల మంది ఔట్

- తొలగిస్తున్నట్టు ప్రకటించిన సీఈవో పాట్ గెల్సింగర్
- $10 బిలియన్ల పొదుపు లక్ష్యంగా చర్యలు
- మెరుగైన ఉద్యోగ విరమణ ప్యాకేజీ ప్రకటన

**న్యూ ఢిల్లీ ఆగష్టు 2:** ఇంటెల్ సీఈఓ పాట్ గెల్సింగర్ డబ్బును ఆదా చేయడం , ఖర్చులను తగ్గించుకోవడం కోసం కంపెనీ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఉద్యోగులకు తెలియజేశారు. 2025 నాటికి కంపెనీ $10 బిలియన్ల పొదుపును చేయాలని యోచిస్తోందని, దీని కారణంగా మొత్తం శ్రామికశక్తిలో 15% తగ్గుతోందని ఉద్యోగులందరికీ మెమోలో పాట్ గెల్సింగర్ వెల్లడించారు. ఇంటెల్ అర్హతగల ఉద్యోగుల కోసం మెరుగైన పదవీ విరమణ ఆఫర్ ను ప్రకటించింది. వచ్చే వారం స్వచ్ఛంద నిష్క్రమణల కోసం అప్లికేషన్ ప్రోగ్రామ్ ను అందజేస్తుంది. ఈ సందర్భంగా సీఈవో గెల్సింగర్ ఇలా పేర్కొన్నారు.. 'నేను బాధాకరమైన వార్త మీతో పంచుకుంటున్నాను. మీకు చదవడం మరింత కష్టమవుతుందని నాకు తెలుసు. ఇంటెల్ కి ఇది చాలా కష్టతరమైన రోజు, ఎందుకంటే మేము మా కంపెనీ చరిత్రలో అత్యంత పర్యవసానంగా కొన్ని మార్పులు చేస్తున్నాము.' అని తెలిపారు.

## ఫాస్టాగ్ కొత్త రూల్స్

- నేటి నుంచి అమల్లోకి..
- ఐదేండ్లు దాటిన వాటిని మార్చుకోవాలి
- అక్టోబర్ 31లోగా కేవైసీ అప్ డేట్ చేసుకోవాలి

2




## ట్రయల్ రన్ 2 సక్సెస్

- సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ 2 నుంచి దిగువకు నీటి విడుదల
- ఇరిగేషన్ అధికారులు, రైతుల హర్షం

2



## లెఫ్ట్ కెనాల్‌కు నీటి విడుదల

- హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

2



# ఫాస్టాగ్ కొత్త రూల్స్

**హైదరాబాద్ , ఆగస్టు 2 (ప్రజాస్వరం) :** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన ఫాస్టాగ్ కొత్త నిబంధనలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయి. కొత్త రూల్స్ ప్రకారం మూడు నుంచి ఐదేండ్ల క్రితం జారీచేసిన ట్యాగ్‌లకు ఈ ఏడాది అక్టోబర్ 31లోగా తప్పనిసరిగా అప్‌డేట్ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. ఐదేండ్ల కంటే పాతవైన ఫాస్టాగ్‌లను మార్చుకోవాల్సి ఉంటుంది. యజమానులు తమ ఫాస్టాగ్‌లను రిజిస్ట్రేషన్, ఛాసిస్ నంబర్లకు డెడ్‌లైన్‌లోగా లింక్ అయ్యేలా చూసుకోవాల్సి ఉంటుంది.

# ట్రయల్ రన్ 2 సక్సెస్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 2, (ప్రజాస్వరం) :** ములకలపల్లి మండలం పూసుగుడంలోని వి.కే రామవరం వద్ద సీతారాం ప్రాజెక్టు పంప్ హౌస్ పేస్ 2 విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించారు. అధికారులు గోదావరి జలాలు దిగువకు విడుదల చేసారు. బాహుబలి మోటర్లు ఆరు ఉండగా ఒక మోటర్ తో పదిహేను వందల క్యూసెక్కుల నీటిని ట్రయల్ ద్వారా దిగువకు విడుదల చేశారు. ట్రయల్ రన్ కోసం ఒక జపాన్ టెక్నీషియన్ తో పాటు చైనా అనుబంధ టెక్నీషియన్ల బృందం గత పది రోజులుగా అవిశ్రాంతిగా పనిచేసారు. ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల ఇరిగేషన్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.



# మరిన్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వేచ్ఛను హరించే చట్టాలు తీసుకరావడం మంచిది కాదని కేటీఆర్ హితవు పలికారు. భావవ్యక్తీకరణ స్వేచ్ఛ హరించేలా కొన్ని చట్టాలు వస్తున్నాయని, సభలో మా సభ్యులు ఎవరూ వీడియోలు తీయలేదని, అసెంబ్లీలోని కెమెరాలన్నీ స్పీకర్ ఆధీనంలోనే ఉంటాయన్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననం జరుగుతోందని, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎంల వ్యక్తిత్వాన్ని కూడా కించపరిచేలా వీడియోలు వచ్చాయని, తెలంగాణకు లబ్ధి కలిగించే విషయాల్లో అందరూ కలిసి పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# టీచర్ల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు




(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఈ ఏడాది మొత్తం బడ్జెట్ లో 7.3 శాతం, అంటే సుమారు 21 వేల కోట్ల రూపాయలను విద్యా శాఖకు కేటాయించామని గుర్తుచేశారు. ప్రభుత్వ రంగంలో 30వేల స్కూళ్లకుగానూ 26 లక్షల మంది విద్యార్థులుంటే, ప్రైవేటు రంగంలో మాత్రం 10వేల స్కూళ్లలోనే ఏకంగా 33 లక్షల మంది విద్యార్థులు ఉండటంపై ఉపాధ్యాయులు ఆలోచన చేయాలని, లోపాలను సరిదిద్దుకుంటూ ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసుకునే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని, అందుకు అవసరమైన సహకారం ప్రభుత్వం నుంచి ఎల్లప్పుడూ ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు. రైతులు, పేద కుటుంబాలకు ఇస్తున్నట్లే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంటు అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే స్కూళ్లలో పారిశుధ్య నిర్వహణ బాధ్యతను కూడా మహిళా సంఘాలకు అప్పగించి, ఏటా రూ.79కోట్ల నిధులను కూడా కేటాయించామని తెలిపారు. తులసివనం లాంటి తెలంగాణలో గంజాయి మొక్కలను పీకేసే పని పాఠశాలల్లోనూ జరగాలని టీచర్లకు ముఖ్యమంత్రి సూచించారు. విద్యార్థులు పక్కదారులు పట్టకుండా చదువులతోపాటు స్పోర్ట్స్ యాక్టివిటీలను పెంచేలా ప్రణాళికలు రూపొందించామని, నైపుణ్యం పెంచడానికి స్కిల్ యూనివర్సిటీని కూడా ఏర్పాటుచేస్తున్నామని సీఎం తెలిపారు. గవర్నమెంట్ బడికి పోవడానికి గర్వపడేలా పరిస్థితులను తీసుకురావాలని టీచర్లకు ముఖ్యమంత్రి నిర్దేశం చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రొఫెసర్ కోదండరాం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారులు, అధికారులు పాల్గొన్నారు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో పోరు

**బెంగళూరు, ఆగస్టు 2, (న్యూస్ పల్స్) :** ముడా స్కాం, వాల్మీకీ కార్పొరేషన్ కుంభకోణంతో కర్నాటక కాంగ్రెస్ లో చిక్కుల్లో పడింది. సీఎం సిద్దరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను ఢిల్లీకి పిలిపించిన హైకమాండ్ పరిస్థితిపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ముడా స్కాంపై సీఎం సిద్దరామయ్యకు గవర్నర్ నోటీసులు ఇవ్వడంపై కర్నాటక కేబినెట్ చర్చించింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే భూకేటాయింపులు జరిగాయని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు.కర్నాటక కాంగ్రెస్ లో మళ్లీ కల్లోలం మొదలయ్యింది. కర్నాటక స్కామ్ లకు కేంద్రబిందువుగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీఎం సిద్ధరామయ్య కుటుంబంపై ముడా భూకుంభకోణం ఆరోపణలు రావడంతో పాటు , వాల్మీకి కార్పొరేషన్ లో వందల కోట్ల స్కాంపై కాంగ్రెస్ హైకమాండ్ సీరియస్ అయ్యింది. సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను కాంగ్రెస్ హైకమాండ్ హుటాహుటిన ఢిల్లీకి పిలిపించింది. రెండు రోజుల పాటు ఢిల్లీలోనే మకాం వేశారు ఇద్దరు నేతలు. కర్నాటకలో సీఎంను మారుస్తారని జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ సీఎం, డిప్యూటీ సీఎంల హస్తిన పర్యటన హాట్ టాపిక్ గా మారింది.సిద్దరామయ్య, డీకే శివకుమార్ తో భేటీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, సూర్జేవాలా పాల్గొన్నారు.

ప్రతిపక్ష నేతలు ఉద్దేశపూర్వకంగా తమ సర్కారుపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని భేటీ సమయంలో సిద్దరామయ్య, డీకే శివకుమార్ అధిష్టాన పెద్దలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పడ్డ ఏడాదికే ఇలాంటి అవినీతి ఆరోపణలు రావడంపై అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.ముడా భూముల వివాదంపై సీఎం సిద్దరామయ్యకు గవర్నర్ తావర్ చంద్ గెహ్లాట్ షోకాజ్ నోటీసు జారీ చేయడం సంచలనం రేపింది. ముడా భూములకు సంబంధించి సమాచారాన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నర్ కార్యాలయం ఆదేశించింది. ముడా స్కాంపై కాంగ్రెస్ కేబినెట్ సమావేశంలో కీలక చర్చ జరిగింది. అయితే కేబినెట్ సమావేశానికి సీఎం సిద్దరామయ్య దూరంగా ఉన్నారు. తన పైనే ఆరోపణలు రావడంతో , ముడా స్కాంపై జరిగే కేబినెట్ సమావేశానికి తాను అధ్యక్షత వహించడం బాగుండదన్న అభిప్రాయాన్ని సిద్దరామయ్య వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అధ్యక్షతన ఈసారి కేబినెట్ సమావేశం జరిగింది.సీఎం సిద్దరామయ్యకు గవర్నర్ నోటీసులు పంపించడంపై కర్నాటక కేబినెట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే ముడా భూకేటాయింపులు చేసిందన్నారు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ముడా చట్టం తీసుకొచ్చిందన్నారు. చట్టం వచ్చిన తరువాతే భూ కేటాయింపులు జరిగాయి. చట్టప్రకారమే ముడా ఆ భూమిని కేటాయించింది. సీఎం సతీమణి ఆ భూమిని కేటాయించాలని కోరలేదని డీకే క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.కర్నాటక కాంగ్రెస్ లో తాజా పరిణామాలను పరిశీలించడానికి ఇద్దరు హైకమాండ్ దూతలు బెంగళూర్ కు వస్తున్నారు. కేసీ వేణుగోపాల్ తోపాటు రణదీప్ సూర్జేవాలా శనివారం బెంగళూరు విచ్చేస్తున్నారు. మరోవైపు, ముడా కేసును సీబీఐకి బదిలీ చేయాలని, స్కామ్ లో భాగమైన సిద్దరామయ్య సీఎం పదవికి రాజీనామా చేయాలంటూ జూలై నెల 25న బీజేపీ నేతలు గవర్నర్ కు ఓ మెమోరాండమ్ ను సమర్పించారు. ఈ క్రమంలోనే గవర్నర్.. ముఖ్యమంత్రి స్పందన కోరినట్టు రాజ్ భవన్ వర్గాలు తెలిపాయి. కాగా, గవర్నర్ పదవిని బీజేపీ రాజకీయంగా వాడుకొంటున్నదని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.



# సాగర్ లెఫ్ట్ కెనాల్‌కు నీటి విడుదల

**నల్గొండ ఆగస్టు 2, (ప్రజాస్వరం) :** నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదలకు హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా నీటి విడుదల చేశారు. వీరితో పాటు ఎంపీ రఘువీర్ రెడ్డి,పలువురు ఎమ్మెల్యేలు ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌తో ఆనంద్ మహీంద్రా భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) :** ప్రముఖ పారిశ్రామికవేత్త ,మహీంద్రా గ్రూప్, మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్, టెక్ మహీంద్రా లిమిటెడ్ చైర్మన్ శ్రీ ఆనంద్ మహీంద్రా మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహీంద్రా గ్రూప్ పెట్టుబడులు, ఇతర అంశాలపై వారితో చర్చించడం జరిగింది. నిన్న శంకుస్థాపన చేసుకున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ఆటోమోటివ్ విభాగాన్ని అడాప్ట్ చేసుకోవడానికి అంగీకరించినందుకు వారికి ధన్యవాదాలు.

# జీఎస్డీపీ16 శాతం పెరుగుదల

**హైదరాబాద్ ఆగస్టు 2 (ప్రజాస్వరం) :** రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం తగ్గిందని కాగ్ నివేదికలో వెల్లడించింది. 2023 మార్చితో ముగిసిన ఏడాదికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదిక ఇచ్చింది. తెలంగాణ జీఎస్డీపీ 2021–22తో పోలిస్తే 2022–23లో 16 శాతం పెరిగిందని, రెవెన్యూ రాబడులు గణనీయంగా 25 శాతం మేర పెరిగాయని, సొంత పన్నుల రాబడి గణనీయంగా 17 శాతం పెరిగిందని, సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగిందని, 2023 మార్చి నాటికి పూర్తి కావాల్సిన 20 ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగిందని, రూ.2749 కోట్ల మేర ద్రవ్యలోటు తక్కువ చేసి చూపించారని కాగ్ నివేదికలో పేర్కొంది. 2022–23లో ప్రభుత్వం ఇచ్చిన రుణాలు, అడ్వాన్స్ లు 150 శాతం పెరిగాయని, సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఏర్పాటు చేసిందని, 2022–23లో బడ్జెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనా వేసిందని, ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ.17,829 కోట్లు అందించిందన్నారు. రాష్ట్రాభివృద్ధి రుణాల వడ్డీపై ఖర్చు తక్కువగా అంచనా వేస్తున్నారని, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను భారీగా అంచనా వేస్తున్నారని, ఏపీ నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదని, ఇళ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్ పామ్ పథకాల నిధులు ఖర్చు కాలేదని, దళితబంధు, రుణమాఫీ పథకాలకు కేటాయింపుల్లో భారీగా ఖర్చు కాలేదని కాగ్ తెలిపింది.

# పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠం

**హుజూర్ నగర్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) :** పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమని ఐసిడిఎస్ అంగన్ వాడీ టీచర్లు ఆకుల రజిని, ఇట్టిమల్ల రేణుక, మీసాల నాగమణి తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం హుజూర్ నగర్ ఏరియా దవాఖానలో డాక్టర్లు వనజ. సింధు. రజని ఆధ్వర్యంలో గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడీ ల్లో గర్భిణులకు ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా అందించే భోజనాన్ని తీసుకోవాలని సూచించారు. తల్లి పాలలో ఉండే పోషక విలువల గురించి వివరించారు.



# క్రీడాభివృద్ధికి పెద్దపీట

**హైదరాబాద్‌కు మరో అంతర్జాతీయ స్టేడియం**

**త్వరలో రాష్ట క్రీడా విధానంపై స్పోర్ట్స్ పాలసీ**

**మండల కేంద్రాల్లోనూ స్టేడియాలు నిర్మిస్తాం**

**అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ కీలక ప్రకటన**



**హైదరాబాద్ ఆగస్టు 2 (ప్రజాస్వరం) :** క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నిఖత్ జరీన్ కు ఆర్థిక సాయం చేయడంతో ఇంటి స్థలం కేటాయిస్తామని, టీమిండియా పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ కు విద్యార్హత లేకున్నా గ్రూప్–1 ఉద్యోగం ఇస్తున్నామని స్పష్టం చేశారు. శాసన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో త్వరలో క్రీడా విధానం తీసుకొస్తామని, హర్యానా క్రీడా విధానం పరిశీలిస్తున్నామని, త్వరలో స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తామని, స్పోర్ట్ పాలసీపై ఎవరు సలహాలు ఇచ్చినా స్వీకరిస్తామని స్పష్టం చేశారు.హైదరాబాద్ లో మరో క్రికెట్ మైదానం వస్తుందని, యూసుఫ్ గూడ, గచ్చిబౌలి, సరూర్ నగర్ స్టేడియాల్లో క్రీడలు తగ్గాయని, ఎల్ బీ స్టేడియంలో క్రీడలు తగ్గడంతో పాటు రాజకీయ కార్యకలాపాలు పెరిగాయన్నారు. హైదరాబాద్ లో మరో అంతర్జాతీయ స్టేడియం తీసుకొస్తామని, స్కిల్ యూనివర్సిటీ సమీపంలో అంతర్జాతీయ స్టేడియం నిర్మిస్తామని, బ్యాగరికంచెలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐతో చర్చలు జరిపామని రేవంత్ రెడ్డి తెలిపారు. క్రీడల కోసం బడ్జెట్ లో రూ.321 కోట్లు కేటాయించామని, హర్యానా తరహాలో క్రీడాకారులను పోత్సహిస్తామన్నారు. భూముల లభ్యత చూసి మండల కేంద్రాల్లో స్టేడియాలు నిర్మిస్తామని, తెలుగువర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# పీఆర్సీకి మోక్షమెప్పుడు..?

**గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది మరిచారా..?**

**న్యూ పెన్షన్ స్కీం స్థానంలో పాత పెన్షన్‌ను కొనసాగిస్తామన్నారు**

**సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించెదెన్నడు..?**

**మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి**

**పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఎప్పటి నుంచి ఇస్తారు**

**సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ**

**హైదరాబాద్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) :** ప్రభుత్వం ఉపాధ్యాయ, ఇతర ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ కు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు లేఖాస్త్రం సంధించారు. ఇప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులను సులభతరం చేసింది తమ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఉద్యోగోన్నతులు పొందిన ఉపాధ్యాయ, ఉద్యోగులతో సీఎం రేవంత్ శుక్రవారం సమావేశమయ్యారు. అంతకంటే ముందే ఈ సమస్యలపై స్పందించాలని హరీశ్ డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన పీఆర్సి కంటే గొప్పది ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కర్ణాటకలో కొత్త పీఆర్సీ ఇప్పటికే అమలులోకి వచ్చింది, తెలంగాణలో మెరుగైన పీఆర్సి ఎప్పటి నుంచి అమలుచేస్తారో చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు.

"మీరు మీ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కనీసం పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలు ఎప్పుడు ఇస్తారో చెబితే అందరూ సంతోషిస్తారు. న్యూ పెన్షన్ స్కీం స్థానంలో ఓల్డ్ పెన్షన్ స్కీం తీసుకువస్తామన్నారు. ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందో సభలో ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని మాట ఇచ్చారు. 8 నెలలు అయినా ఆ ఊసేలేదు. వారి సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారో సభాముఖంగా ప్రకటించండి. పాఠశాలలకు స్కావెంజర్స్ ను అనుమతిస్తామన్న మీ హామీని ఎప్పుడు కార్యరూపంలోకి వస్తుందో చెప్పండి. పాఠశాలలకు ఉచిత విద్యుత్ తోపాటు మరికొన్ని సమస్యలు ఉన్నాయి వాటినీ పరిష్కరించాల్సి." అని తన లేఖలో పేర్కొన్నారు హరీష్ రావు. బదిలీ అయ్యి ఇప్పటివరకూ ఆ బడిలో చేరని ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలన్నారు. బదిలీలతో ఖాళీ అయిన పాఠశాలల్లో అవసరమైన మేరకు విద్యావాలంటీర్లను నియమించాలని సూచించా రు. మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేఖలో తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల వేతనాలు కూడా పెంచుతామని చెప్పారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట ఇచ్చే టిఫిన్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

10,468 పండిత, పీఈటీ పోస్టుల అప్ గ్రేడేషన్ కు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్ని రకాల అనుమతులు ఇచ్చిందన్నారు. సర్వీసు రూల్స్ 11, 12 మార్చామని కొత్తగా 2,3, 9,10 జీ.ఓలు తీసుకొచ్చామన్నారు. 2023 సెప్టెంబర్ 18 నాడు కాళేశ్వరం జోన్ 1లో 1050 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ ప్రమోషన్లు ఇచ్చామన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 10,000 ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరు చేశామన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయుల పదోన్నతులకు, బదిలీలకు కూడా గతప్రభుత్వమే లాంఛనాలు పూర్తిచేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి దఫా 43 శాతం, రెండోసారి 30 శాతం ఫిట్మెంట్ ఇచ్చిందన్నారు. కరోనాతో కష్టాల్లో ఉన్నప్పటికీ 30 శాతం పీఆర్సీ ప్రకటించామని తెలిపారు.

# గ్రేటర్ విస్తరణకు మేం వ్యతిరేకం

**హైదరాబాద్ ఆగస్టు 2 (ప్రజాస్వరం) :** ప్రజాభిప్రాయానికి భిన్నంగా, అధికారాన్ని కేంద్రీకృతం చేయాలనే యావతో కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్న స్థానిక సంస్థల విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నట్లు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్స్ పర్ట్స్ సూచనలు తీసుకోకుండా, సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించకుండా జీహెచ్‌ఎంసీ పరిధిని విస్తరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడంపై ఆయన తప్పుబట్టారు. 15 ఏళ్ల కిందట హైదరాబాద్ శివారులోని ఉప్పల్, కాప్రా, కుత్బుల్లాపూర్ లాంటి మున్సిపాలిటీలను విలీనం చేసినా.. ఇప్పటికీ ఆ ప్రాంతాలు రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ పాలనతో అభివృద్ధి కుంటుపడిందని మండిపడ్డారు. మరోవైపు హైదరాబాద్ మహానగరం మ్యాన్ హోల్ మరణాలకు, కుంగిన నాలాలకు, కూలుతున్న భవనాలకు, కాలుతున్న భవనాలకు, ట్రాఫిక్ జాంలకు, కాలుష్య కోరలకు కేరాఫ్ గా మిగిలిందన్నారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు.. నిజాం కాలంనాటి భూగర్భ డ్రైనేజీని ఆధునీకరించకపోవడం, చెరువుల పూడిక తీయకుండా, సుందరీకరణ జరపకుండా నిర్లక్ష్యం చేశాయని మండిపడ్డారు. కేవలం ఆదాయాన్ని కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ శివారులోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను విలీనం చేయాలనే ఆలోచన చేస్తోందని ఎన్ వీఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు. స్థానిక సంస్థల విలీనానికి ముందు స్థానిక ప్రజల నుంచి ప్రజాభిప్రాయం తీసుకోవాలని, సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా సంబంధిత పార్లమెంటు సభ్యులు, స్థానిక పురపాలక సంఘాల చైర్మన్లు, కౌన్సిలర్లతో, కార్పొరేషన్ల మేయర్లు, కార్పొరేటర్లతో విస్తృత స్థాయి చర్చలు జరిపిన తర్వాతే అడుగు ముందుకు వేయాలని హెచ్చరించారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, పౌరుల నిర్ణయాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ తగిన కార్యాచరణతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీహెచ్‌ఎంసీ పరిధిని విస్తరించేలా ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న అనేక ప్రాంతాలను విలీనం చేయాలని ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. 33 గ్రామపంచాయతీలు, 20 పురపాలక సంఘాలు, 8 కార్పొరేషన్లు, 61 పారిశ్రామిక వాడలు, కంటోన్మెంట్ బోర్డు వీటన్నింటినీ కలిపి ప్రత్యేక గ్రేటర్ సంస్థగా రూపొందించాలని కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు ప్రకటనలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగానే అదే పద్ధతిలో ప్రజల ఆలోచనలకు భిన్నంగా జీహెచ్‌ఎంసీ పరిధి విస్తరణ కోసం స్థానిక సంస్థల విలీన ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామన్నారు.. ప్రస్తుత జీహెచ్‌ఎంసీలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. చాలా మున్సిపాలిటీల్లో ఇప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, వీధి దీపాల సమస్యలు, ప్రజా సమస్యలతో సతమతమవుతున్నారు. నిజాం కాలంనాటి భూగర్భ డ్రైనేజీని ఆధునీకరించలేదు. చెరువులను అభివృద్ధి చేయలేదు. సుందరీకరణ జరపలే.. పూడికలు తీయని పరిస్థితి. పురపాలక సంఘాల్లో ప్రజాప్రతినిధులు, పౌరులు వ్యతిరేకించినా నాటి ప్రభుత్వం అధికార బలంతో ఆయా మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసిందని దుయ్యబట్టారు. ప్రస్తుత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ అధికారాన్ని కేంద్రీకృతం చేయాలనుకుంటోంది. కేవలం ఆదాయాన్ని కొల్లగొట్టే దురుద్దేశంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. వ్యవసాయ భూములు, ఉద్యానవనాలు, కులవృత్తుల సంఘాల ఆశలను అడియాసలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిపై గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరిస్తోందన్నారు. ప్రజలపై పన్నులు బాదుతూ, స్థానిక సంస్థల అభివృద్ధిని మర్చిపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

# కూలిన మిద్దె నలుగురు మృతి

**నంద్యాల, ఆగస్టు 2 (ప్రజాస్వరం):** చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామం నందు పాత మట్టి మిద్దె గురువారం అర్ధరాత్రి కూలి పడి ఇంటిలో నిద్రిస్తున్న నలుగురు మృతి చెందడం జరిగింది. మరణించిన వారిలో గురు శేఖర్ రెడ్డి(45), దస్తగిరమ్మ (38), ఇద్దరు కుమార్తెలు పవిత్ర(16), గురు లక్ష్మి (8) మరణించడం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున గమనించిన స్థానికులు హుటా హుటినా శిథిలాలను తొలగించి మృతదేహాలను వెలికి తీయడం జరిగింది. ఒకే కుటుంబంలో ఒకేసారి నలుగురు మృతి చెందడంతో విషాదఛాయలు అలుము కున్నాయి. తల్లిదండ్రులకు ముగ్గురు ఆడపిల్లలు ఉండగా వారిలో రెండవ అమ్మాయి ప్రసన్న పొద్దుటూరు ఉషోదయ పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది. ఆళ్లగడ్డ సీఐ హనుమంత నాయక్, ఎస్ఐ రమణయ్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని మరణించిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది.

# బాలానగర్‌లో వీధి కుక్కల దాడి

**హైదరాబాద్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) :** ఓ వీధి కుక్క స్వైర విహారం చేస్తూ, రోడ్డు పై కనిపించిన ప్రతి ఒక్కరినీ కరుస్తూ వెళ్లిన సంఘటన బాలానగర్ లో చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం.. హైదరాబాద్ బాలనగర్ పరిధి వినాయకనగర్‌లో వీధి కుక్క స్వైర విహారం చేసింది. ఏకంగా 16మందిని కరిచింది. గాయపడిన వారిలో మూడేళ్ల చిన్నారి కూడా ఉంది. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కాలనీ వాసుల ఫిర్యాదుతో డాగ్‌స్క్వాడ్ సిబ్బంది దాదాపు 2గంటల పాటు శ్రమించి కుక్కను పట్టుకున్నారు.మధ్యాహ్న సమయంలో వీధి కుక్క మొదటగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ బాలుడి పై దాడి చేసింది. బాలుడిని కుక్క నుండి కాపాడిన స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అదే కుక్క సాయి నగర్, వినాయక్ నగర్, రాజు కాలనీలలో తిరుగుతూ మొత్తం 16 మందిపై దాడికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. దాడికి గురైన వారిలో ఏడాదిన్నర వయస్సు నుండి 16 ఏళ్ళ వయస్సు చిన్నారులు, బాలురు ఉన్నారు . వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. సంవత్సరం క్రితం ఇదే ప్రాంతంలో ఓ కుక్క 10 మంది పై దాడి చేసిన సంఘటన మరువక ముందే మరో సంఘటన చోటు చేసుకోవటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి

4 www.prajaaswaramdaily.com శనివారం 3 ఆగస్టు 2024





పాపన్నపేట మండలం గాంధారిపల్లి గ్రామంలో ఫ్రై డే-డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- డ్రై డే కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం గాంధారిపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించి, ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామ పరిసరాలను, పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగాలు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని పేర్కొన్నారు. దోమల వృద్ధిని అరికట్టడానికి, డెంగ్యూ వ్యాప్తిని నిరోధించడానికి సురక్షితమైన పారిశుధ్య పద్ధతులను ప్రోత్సహించడానికే డ్రై డే కార్యక్రమాన్ని పాటిస్తున్నామని చెప్పారు. పారిశుధ్యం ప్రాముఖ్యతను తెలియజేస్తూ శుక్రవారం- డ్రై డేను జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహిస్తుందని అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులతో పాటు జీపీ, మండల స్థాయి ప్రభుత్వ అధికారులతో సమావేశాలు నిర్వహించి ప్రచారంపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా యంత్రాంగం అన్ని గ్రామపంచాయతీల్లో నిర్వహించిన ఫ్రైడే - డ్రై డే కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం వహించారని తెలిపారు. ఇళ్లలో వాడే నీళ్ల కుండీల్లోని నీటిని



రెండ్రోజులకోసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని అన్నారు. కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ తొట్లు వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. శుక్రవారం మెదక్ జిల్లాలోని ప్రజలు నీరు నిలిచి ఉండే కుండలు లేదా పాత్రలను ఖాళీ చేసి శుభ్రం చేయడానికి భాగస్వామ్య వహించారని వారు నీటి ట్యాంకులు, నీరు పేరుకుపోయిన ఇతర పరిసర ప్రాంతాలను కూడా శుభ్రపరుస్తున్నారన్నారు. శుక్రవారం డ్రై డే వ్యాధులను నియంత్రించడానికి వెక్టర్ వ్యాధులను తొలగించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డ్రై-డే యొక్క లక్ష్యం గురించి వివరిస్తూ, ప్రతీ శుక్రవారం ఇంటి స్థాయిలో మూడు గంటల పాటు పాత్రలు, పాత్రలు, నీటి ట్యాంకులు ఖాళీ మరియు డ్రైనేజీ, కాలువలలో చమురు బాల్స్ వదలడం మరియు నీటి వనరులను శుభ్రపరచడం ద్వారా ప్రజలను ప్రేరేపించడం ద్వారా దోమల పెంపకం మరియు డెంగ్యూ వ్యాప్తిని నియంత్రించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ
## కల సాకారంమైంది

మెదక్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : ఎన్నో సంవత్సరాల కల నెరవేరడం సంతోషదాయకమని ఎమ్మార్పీఎస్, మాదిగ సంఘం మహిళ విభాగం నేతలు హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పైన కోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో మాదిగ సంఘం మహిళలు నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకురాలు అయితారం సంగీత మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై కోర్టు తీర్పు అనుకూలంగా రావడం చాలా సంతోషదాయకమని అన్నారు. మాదిగల హక్కుల కోసం అనేక మంది పోరాటాలు చేయడం జరిగిందని, బీజేపి ప్రభుత్వం మాదిగల పక్షాన వారికి అండగా నిలిచిందని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నర్సిపల్లి పద్మ, తిప్పాపురం మహేష్, చిగురుమామిడి ఏసు, మమత, రేణుక, అనిత, సుగుణ లత, బంజర్ దొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.



## లారీ బైక్ ఢీ.. ఒకరు మృతి
### ఇద్దరికీ తీవ్ర గాయాలు

మేడ్చల్ , ఆగస్టు 2 (ప్రజాస్వరం) : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్ దుండిగల్ నుండి మేడ్చల్ సీఎంఆర్ కళాశాల వద్ద బైక్ పై ముగ్గురు వెళ్తుండగా అండర్ బ్రిడ్జి వద్ద యూటర్న్ తీసుకొని లారీని ఢీకొట్టాడు. దీంతో మెదక్ చెందిన సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలయ్యవారిని చికిత్స నిమిత్తం నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్ తరలించగా మృతి చెందిన సాయి మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ తరలించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## నిర్మలా జగ్గారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు

మెదక్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఛైర్పర్సన్ నిర్మలా జగ్గరెడ్డి ని మెదక్ కాంగ్రెస్ నేతలు కలిసి శుక్రవారం సన్మానించారు. మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజొద్దీన్, మాజీ కౌన్సిలర్ గా రవి లు నిర్మలా జాగ్గారెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నిర్మలా జగ్గారెడ్డికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవీ రావడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం జగ్గారెడ్డి దంపతులు ఎంతో కృషి చేశారని, వారికి మంచి పదవీ ఇచ్చి తగు గుర్తింపు ఇచ్చారని తెలిపారు. మెదక్ జిల్లాపై కూడా అభివృద్ధి విషయంలో సహకరించాలని కోరామని అన్నారు.

## కృతజ్ఞతాసభకు తరలివెళ్లిన ఉపాధ్యాయులు

మెదక్, ఆగస్టు2 (ప్రజాస్వరం):పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులు, భాషోపాధ్యాయులు,ఉపాధ్యాయులు హైదరాబాద్లో నిర్వహించనున్న సీఎం కృతజ్ఞతా సభకు శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రం నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరికృష్ణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రమోషన్లు కల సాకారం అయిందని, దీంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. డైట్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను, మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి శాఖలో పోస్టులను, ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ సాధించి ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.





### అటవీ, రెవెన్యూశాఖల మధ్య
## భూ వివాదాలను పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



రామాయంపేట, ఆగస్టు 2(ప్రజాస్వరం) : ప్రజా సర్వం.మెదక్ నియోజకవర్గం శంకరంపేట మండలం లోని గ్రామాల్లో ఉన్న భూ వివాదాలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విధాన మండలిలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ఎస్ కొండాపూర్,గజగట్లపల్లి, మాంధాపూర్ గ్రామాల్లో పేద రైతులు గృహాలు నిర్మించుకొని, వ్యవసాయం చేసుకుంటున్నారు.గత 60,70 సంవత్సరాలుగా వారు జీవనం కొనసాగిస్తున్నారు.ఇటీవల కాలంలో అటవీ శాఖ అధికారులు ఇల్లు నిర్మించుకున్న స్థలం అటవీ శాఖకు చెందినదని,వెంటనే ఖాళీ చేయాలని హెచ్చరిస్తున్నారనిఅన్నారు.గత 70 సంవత్సరాలుగా బోర్లు వేసుకొని,కరెంటు బిల్లులు కడుతూ వ్యవసాయం చేసుకున్న రైతుల పొలాలు మావే అంటూ అటవీ శాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు.ప్రభుత్వం అటవీ రెవెన్యూ శాఖలను సమన్వయం చేసి జాయింట్ సర్వే చేయించాలని ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏడు దశాబ్దాలుగా జీవనం కొనసాగిస్తున్న రైతు కుటుంబాలు ఆగం కాకుండా ప్రభుత్వ అధినేతలు సరైనచర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పాపన్నపేట, మెదక్ మండలం,మెదక్ పట్టణంలోని 59 జీవో ప్రకారం అర్హత కలిగిన లబ్దిదారులకు హక్కులు కల్పిస్తూ పట్టా సర్టిఫికెట్లు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. 59జీవొ ప్రకారం నోటీసులు ఇచ్చి ఇప్పటికే వారిని అర్హులుగా గుర్తించారు కాబట్టి వెంటనే హక్కులు కల్పించి ఆయా ఆస్తులకు సొంతదారులను చేయాలని శేరి సుభాష్ రెడ్డి విధానమండలి చైర్మన్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,

### సచివాలయం ముట్టడికి వెళ్లకుండా
## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

రామాయంపేట, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : ప్రజా సర్వంమెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సర్పంచ్లను చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న వారిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచులు మాట్లాడుతూ 2019-2024 సంబంధించిన సర్పంచులము గత ఐదు సంవత్సరాలుగా గ్రామాలలో చేసినటువంటి అభివృద్ధి పనులకు తమకు బిల్లులు చెల్లించలేదని అన్నారు.నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్న గ్రామాల్లో పని చేసిన దానికి పెండింగ్ లో ఉన్న బిల్లులు ఇంతవరకు అసలు ఇవ్వలేదన్నారు.గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడుతూ ముందుకు సాగుతున్న తమకు అప్పులు కుప్పలు చేసి తాము గ్రామాలు అభివృద్ధి పరుచుకొని ముందుకు వెళ్తున్నాం అన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ సర్పంచులు 12,769 మంది ఉన్నారని మా ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ సర్పంచుల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికలకోడ్ కు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో సర్పంచులు చేసినటువంటి పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలు బయలుదేరుతున్న తమను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని వారు తెలియపరచారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచులు ఉమామహేష్ స్వామి, సుభాష్, నర్సాగౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## రామాయంపేట ఎస్ఐ బదిలీ
### ఘనంగా వీడ్కోలు పలికిన సిబ్బంది

రామాయంపేట, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : మెదక్ జిల్లా రామాయంపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ రంజిత్ కుమార్ బదిలీపై వెళ్లారు. గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ నేడు సాధారణ బదిలీలలో భాగంగా కామారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సిబ్బంది, ఎస్ ఐ రంజిత్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వీడ్కోలు పలికారు. ఉద్యోగరీత్యా బదిలీలు సర్వ సాధారణమని అన్నారు. రామాయంపేట మండల పట్టణ ప్రజలకు సేవ చేయాలన్నారు.

## ముదిరాజ్‌లు ఎన్నికల్లో పోటీ చేయాలి



రామాయంపేట, ఆగస్టు 2(ప్రజాస్వరం) : జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు మానెగండ్ల రామకృష్ణయ్యను ముదిరాజ్ సంఘం నాయకుడు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు అల్లుడు జగన్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సత్కరించారు. ముదిరాజులు ఏకతాటిపైకి వచ్చే విధంగా ప్రతీ ముదిరాజ్ సోదరుడు, సోదరీమణి కృషి చేయాలని అల్లుడు జగన్ ముదిరాజ్ వారిని కోరారు. వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు పోటీకి సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈసారి ప్రతీ గ్రామంలో ముదిరాజ్ కులస్తులు నామినేషన్ వేసి తప్పక గెలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# జీవనోపాధిని మెరుగుపర్చాలి

## అధికారులు చిత్తశుద్ధితో కృషిచేయాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్, ఆగస్టు 2(ప్రజాస్వరం): ప్రజల జీవనోపాధిని మెరుగుపర్చడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. శుక్రవారం స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగస్టు 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజల ఆవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలన్నారు. ఐదు రోజుల పాటు రోజువారీగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారిని భాగస్వాములనుచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీలు, వసతిగృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్లో పారిశుద్ధ పనులను చేపట్టాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు త్రాగు నీరు సరఫరా అందించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల రహదారులకు స్వాగతం, ధన్యవాదాలు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ తగిన సంఖ్యలో వేసినట్లయితే దోమల వృద్ధిని నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు. విషజ్వరాలను గుర్తించి అవసరమైన చికిత్సలను అందించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో గృహాల నుంచి వేరు చేయబడిన వ్యర్థాలను సేకరించి కంపోస్ట్ ఎరువును ఉత్పత్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల పరిదిల్లో మనుషులపై దాడి చేసే వీధి కుక్కలను గుర్తించి స్టెరిలైట్ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనపై వ్యాసరచన, పద్య గేయ పోటీలు స్వచ్ఛధనం పచ్చదనంపై 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన, పద్య గేయాలలో పోటీలు నిర్వహించి మొదటి బహుమతి, రెండవ బహుమతుల కింద నగదు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా గోడలపై పెయింటింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలి: కలెక్టర్ లక్ష్యాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో ప్రణాళిక బద్ధంగా వనమహోత్సవాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందులోభాగంగా గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో నూతన పార్కులకు శ్రీకారం చుట్టి సుందరీకరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున మునగ , కరివేపాకు, మామిడి, ఉసిరి, దానిమ్మ తదితర ఇంటి అవసరాల నిమిత్తం ఉపయోగపడే మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్తు సమస్యలను పరిష్కరించడంతో పాటు ఒరిగిన స్తంబాలు, వ్రేలాడుతున్న వైర్లను సరిచేయాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్డీవో శ్రీనివాస్, డీపీవో జయసుధ, డీఎంహెవో పల్వన్ కుమార్, డీఈవో రేణుకాదేవి, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, పశు సంవర్ధక శాఖ అధికారి పూర్ణచంద్రరావు, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# 173 మంది బాలకార్మికులకు విముక్తి

## వికారాబాద్ జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ 10వ విడత : జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి



వికారాబాద్, ఆగస్టు 2 (ప్రజాస్వరం): బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10వ విడుతలో జిల్లా వ్యాప్తంగా 173 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి వెల్లడించారు . ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో సబ్ డివిజన్ ల వారీగా 03 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని జివ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 173 మంది బాలకార్మికులను గుర్తించదమైనదని తెలిపారు. ఇందులో 151 మంది మగ పిల్లలు మరియు 22 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. 173 మంది బాలబాలికలలో 31 మంది ఇతర రాష్ట్రాలకు సంబందించినవారు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపైన 15 ఎఫ్ఐఆర్లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. సబ్ డివిజన్ల వారీగా వివిధ శాఖల అధికారులు సమన్వయము తో కలసి పనిచేసి ఆపరేషన్ ముస్కాన్ను విజయవంతం చేసిన ప్రత్యేక బృందాల సభ్యులను ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# లారీ బైక్ ఢీ.. ఒకరు మృతి

## ఇద్దరికి తీవ్ర గాయాలు

మేడ్చల్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్ దుండిగల్ నుండి మేడ్చల్ సీఎంఆర్ కళాశాల వద్ద బైక్ పై ముగ్గురు వెళ్తుండగా అండర్ బ్రిడ్జి వద్ద యూటర్న్ తీసుకొని లారీని ఢీకొట్టాడు. దీంతో మెదక్ చెందిన సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలయ్యవారిని చికిత్స నిమిత్తం నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్ తరలించగా మృతి చెందిన సాయి మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ తరలించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు





# శాకంబరి రూపంలో కన్యకాపరమేశ్వరి



వికారాబాద్, ఆగస్టు 2 (ప్రజా స్వరం): వికారాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్ర వారం వికారాబాద్ శ్రీరామ మందిరంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారిని శాకంబరి రూపంలో అలంకరించడం జరిగింది. అలాగే మన ఊరు-మనసారే కార్యక్రమంలో భాగంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాలే లక్ష్మణ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి యాష్కి సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు ఈరెల్లి రఘునందన్, కోశాధికారి దోమ శ్రీకాంత్, సహాయ కార్యదర్శి మ్యాడం వేణుగోపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు యాష్కి శిరీష, మహిళా సంఘం అధ్యక్షురాలు మ్యాడం లక్ష్మి, ప్రధాన కార్యదర్శి యాష్కి సువర్ణ, ఉపాధ్యక్షురాలు కొట్టి విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి కుంచం శ్రీదేవి, కోశాధికారి పోకల మమత, ఆర్యవైశ్య సంఘం , మహిళా సంఘం సభ్యులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

## అంతిమ విజయం న్యాయానిదే




వికారాబాద్, ఆగస్టు 2(ప్రజాస్వరం): ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కు భారత అత్యున్నత న్యాయస్థానం ఆమోదం తెలుపుతూ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ దళిత ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్గీకరణ ఉద్యమానికి నాయకత్వం వహించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ చిత్రపటాన్ని ప్రదర్శించారు. ఎస్సీ కులాల వర్గీకరణ జరగకపోవడం వల్ల గత మూడు దశాబ్దాల పాటు మాదిగలు మాదిగ ఉప కులాలు ఎంతో నష్టపోయాయని గుర్తు చేశారు.. ఈ అంశంపై గత 30 ఏళ్లుగా జరిగిన ఉద్యమం లో ఎంతోమంది మాదిగలు తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. కొంత ఆలస్యమైనా కూడా ధర్మం మాత్రం గెలిచిందని ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఈ సుదీర్ఘ 30 సంవత్సరాల వర్గీకరణ కోసం నిర్విరామంగా పోరాడిన యోధుడు మంద కృష్ణ మాదిగకు, వర్గీకరణ కోసం సహకరించిన ప్రధాని మోదీ కి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ కృతజ్ఞతలు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీలు ఎస్సీ ఉప కులాలు పోరాటం కొనసాగిస్తున్నామని నేటికీ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును యావత్ మాదిగ మాదిగ ఉప కులాలు ఇతర సామాజిక వర్గాలు స్వాగతం పలుకుతున్నాయని తాండూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున మాదిగ మాట్లాడారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు 30 సంవత్సరాల పోరాటకాలములో ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన మాదిగ అమరవీరులకు వారి కుటుంబాలకు ఈ వర్గీకరణకు సహకరించిన సమాజంలో ఉన్నటువంటి అన్ని కులవర్గాలకు భారత ప్రధాని నరేంద్ర మోడీకి దేశ హోంశాఖ మంత్రి అమిత్ షాకు మంత్రివర్యులు కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇన్నేళ్ల కాలంలో మాదిగలు చేస్తున్న పోరాటానికి వారి ఆశయాలకు సుప్రీంకోర్టు తీర్పు ఒక మంచి పరిణామమని అలాగే మాదిగల చిరకాలవాంఛ ఇంతకాలానికి నెరవేరిందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పి ఆనంద్ మాదిగ, ఆశన్న బాలరాజ్, వెంకటేష్ , నర్సింలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలా జగ్గారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు

మెదక్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఛైర్పర్సన్ నిర్మలా జగ్గరెడ్డి ని మెదక్ కాంగ్రెస్ నేతలు కలిసి శుక్రవారం సన్మానించారు. మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాఫీజొద్దీన్, మాజీ కౌన్సిలర్ గా రవి లు నిర్మలా జాగ్గారెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నిర్మలా జగ్గారెడ్డికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవీ రావడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం జగ్గారెడ్డి దంపతులు ఎంతో కృషి చేశారని, వారికి మంచి పదవీ ఇచ్చి తగు గుర్తింపు ఇచ్చారని తెలిపారు. మెదక్ జిల్లాపై కూడా అభివృద్ధి విషయంలో సహకరించాలని కోరామని అన్నారు.





# శామీర్ పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మండల కేంద్రానికి మార్చాలి

మేడ్చల్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : శామీర్ పేట మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండేవిదంగా మార్చాలని మేడ్చల్ జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం శామీర్ పేట మండలకేంద్రం అలియాబాద్ చౌరస్తాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శామీర్ పేట మండల కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం 1996 నుంచి అద్దె భవనంలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి రాజీవ్ రహదారిలోని దర్గా వద్దకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మార్చాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కొత్త భవనంలోకి మార్చితే అక్కడ పార్కింగ్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వాపోయారు. రోడ్డు పక్కన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరుగుతాయని వినియోగదారుల ప్రాణాలకే ముప్పు పొంచి ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్, మాజి ఎంపిపి పల్లె సీతారాములుగౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మల నర్సింహ, గాదె వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
శుక్రవారం, 2 ఆగస్టు 2024 www.prajaaswaramdaily.com 2PM



# సీఎం రేవంత్ ఇంటికి 'బండ్ల'

హైదరాబాద్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మార్పు అంశం రోజుకో మలుపు తీరుగుతున్నది. బీఆర్ ఎస్ నుంచి గెలిచిన ఆయన ఇటీవల కాంగ్రెస్లో చేరిన విషయం తెలిసిందే. అక్కడ పట్టించుకోవడం లేదని రెండు రోజుల క్రితం తిరిగి బీఆర్ ఎస్ లోనే కొనసాగుతానని ప్రకటించారు. ఈమేరకు కేటీఆర్ ను కలిశారు. దీంతో, అప్రమత్తమైన కాంగ్రెస్ ఆయనను బుజ్జగించే బాధ్యతను మంత్రి జూపల్లి క్రిష్ణారావుకు అప్పగించింది. నిన్న జూపల్లి ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి బుజ్జగించారు. అనంతరం మీడియాతో మాటాల్డుతూ బండ్ల కాంగ్రెస్లోనే కొనసాగుతారని ప్రకటించారు. ఈరోజు ఉదయం క్రిష్ణమోహన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మరోసారి కలిశారు. దీంతో బండ్ల ఏ పార్టీలో ఉన్నారో తెలియడం లేదని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# హైదరాబాద్‌లో మరో క్రికెట్ స్టేడియం

లక్ష మంది కూర్చునే సామర్థ్యం, అధునాతన సదుపాయాలు


బేగరికంచలోని స్కిల్ యూనివర్సిటీకి సమీపంలో నిర్మాణం

బీసీసీఐతో చర్చించాం : సీఎం రేవంత్ రెడ్డి

మహమ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్ కు ప్రభుత్వ ఉద్యోగాలు

హైదరాబాద్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : నగరంలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. బేగరికంచలోని స్కిల్ యూనివర్సిటీకి సమీపంలో ఈ నిర్మాణం చేపడతామని తెలిపారు. దీనిపై బీసీసీఐతో ప్రాథమిక చర్చలు పూర్తిచేశామని శాసనసభలో ప్రకటించారు. రాష్ట్రంలో క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. త్వరలో స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తామన్నారు. దీనికోసం హరియాణా విధానాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. క్రీడల కోసం బడ్జెట్ లో రూ.321కోట్లు కేటాయించామన్నారు. యూసుఫ్గూడ, గచ్చిబౌలి, సరూర్ నగర్ స్టేడియాల్లో క్రీడలు తగ్గాయని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో క్రీడలు తగ్గి.. రాజకీయ కార్యకలాపాలు పెరిగాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు గ్రూప్ -1 ఉద్యోగం ఇస్తున్నామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్ కు ఆర్థికసాయం చేశామని.. ఇంటిస్థలం కూడా కేటాయించామని తెలిపారు. వ్యసనాల నుంచి యువతను బయటకు తీసుకురావాలంటే క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందన్నారు. వచ్చే సమావేశాల్లో క్రీడలకు సంబంధించిన పాలసీ తీసుకొస్తామని.. దీనికి సంబంధించి ప్రతిపక్షాలు సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు. విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దీనికి అందరూ సహకరించాలని సీఎం కోరారు.







నీట్ పేపర్ లీక్..

## ఆ రెండు ప్రాంతాల వరకే

### వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : నీట్ యూజీ 2024 పరీక్ష ప్రశ్నపత్నం లీకేజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షను రద్దు చేయాల్సిన అవసరం లేదంటూ ఇటీవల కీలక తీర్పునిచ్చిన ధర్మాసనం.. అందుకుగల కారణాలను వివరిస్తూ శుక్రవారం మళ్లీ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లోపాలను ధర్మాసనం ఎత్తిచూపింది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే లోపాలను సరిదిద్దుకోవాలని సూచించింది. 'విస్తృత స్థాయిలో లీక్ జరగలేదు. ఝార్ఖండ్ లోని హజారీబాగ్, బిహార్ లోని పట్నా వరకే పరిమితమైంది. దానిపై దర్యాప్తు జరుగుతోంది. అందుకే మేం పరీక్షను రద్దు చేయాలనుకోలేదు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్టీయేదే' అని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా ఎన్టీయే పనితీరు, పరీక్షల్లో సంస్కరణల కోసం నియమించిన ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని కమిటీకి సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్యానెల్ ను మరింత విస్తరించాలని పేర్కొంది. పరీక్షా విధానంలో లోపాలను సరిదిద్దడానికి అవసరమైన చర్యలపై కమిటీ సెప్టెంబరు 30లోగా తమ నివేదికను అందజేయాలని ఆదేశించింది. పరీక్షా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ సాంకేతిక సంస్థల సాయం తీసుకోవాలని సూచించింది. ఈ నివేదిక అందిన తర్వాత అందులోని అంశాలను అమలుచేసే అంశంపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని కేంద్రం, విద్యాశాఖను ధర్మాసనం ఆదేశించింది.

## కాంగ్రెస్ బిల్లులను సమర్థించిన బీజేపీ

హైదరాబాద్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల చివరి రోజైన శుక్రవారం కాంగ్రెస్ సర్కారు పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. సివిల్ కోర్టు సవరణ బిల్లును సమర్థిస్తూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ప్రభుత్వానికి కొన్ని సూచనలను చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెంచాలని కోరారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కోర్టులకు సొంత భవనాలు లేవని.. అద్దె భవనాల్లో కోర్టులు నిర్వహించడం బాధాకరం అన్నారు. నియోజకవర్గాల్లో జూనియర్ సివిల్ కోర్టులు లేవన్నారు. కేసులు సత్వర పరిష్కారం కావాలంటే జూనియర్ సివిల్ కోర్టులు పెంచాలన్నారు. కోర్టుల అంశంలో గత ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దాలన్నారు. తెలంగాణ సంక్షిప్త పదాలను టీఎస్ నుంచి టీజీగా మార్చే బిల్లునూ బీజేపీ సమర్థించింది.

# కేరళకు రెడ్అలర్ట్

### మరోసారి వర్షాలు ముంచెత్తొచ్చని హెచ్చరిక

### 300 దాటిన మృతుల సంఖ్య.. 200 మందికి గాయాలు

### నాలుగో రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు

### వెయ్యి మందిని కాపాడిన రెస్క్యూ సిబ్బంది



వయనాడ్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : వయనాడ్లో నాలుగో రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇప్పటి వరకు వెయ్యి మందిని కాపాడారు. కాగా.. మరో 200 మందికి గాయలవ్వగా వారందరూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విలయంలో ఇప్పటివరకు 308 మంది చనిపోయారు. ఆర్మీ, ఎన్డిఆర్ఎఫ్, కోస్ట్ గార్డ్, నేవీతో కూడిన సంయుక్త బృందం సహాయకచర్యలు కొనసాగిస్తోంది. నలభై బృందాలుగా ఏర్పడి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. చలియార్ నది పరిధిలోని 8 పోలీస్ స్టేషన్లలోని సిబ్బంది, గజఈతగాళ్లు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా రెస్క్యూ ఆపరేషన్ చేపడుతున్నారు. ఇప్పటికే సహాయక చర్యల్లో ఆరు శునకాలు నిమగ్నమై ఉండగా.. మరో నాలుగింటిని తమిళనాడు నుంచి వయనాడ్ కు తీసుకురానున్నారు. కాగా, రాబోయే రెండు రోజుల్లో వయనాడ్ సహా ఇతర జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హచ్చరించింది. ఇడుక్కి, త్రిసూర్, పాలక్కాడ్, మలప్పురం, కోజికోడ్, కన్నూర్, కాసర్గోడ్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ ప్రకటించింది. దీంతో మరోసారి ఆందోళన మొదలైంది.

## సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం

### కేటీఆర్ వర్సెస్ మంత్రి పొన్నం



హైదరాబాద్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : సోషల్ మీడియాలో జరుగుతున్న ఫేక్ ప్రచారంపై కేటీఆర్ వర్సెస్ మంత్రి పొన్నంల మధ్య మాటల యుద్ధం నడిచింది. తొలుత కేటీఆర్ మాట్లాడుతూ.. సభలో తమ సభ్యులు వీడియోలు తీయలేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననం జరుగుతోందన్నారు. ప్రధాని, సీఎంల వ్యక్తిత్వాన్ని కూడా కించపరిచేలా వీడియోలు పెడుతున్నారని మండిపడ్డారు. దీనికి మంత్రి పొన్నం రిప్లై ఇస్తూ.. రాష్ట్రంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు వచ్చిన ఇబ్బందేమీ లేదని మంత్రి పొన్నం అన్నారు. సామాజిక మాధ్యమాల్లో కొందరు అతిగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. మహిళా మంత్రిపైనా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సభా కార్యక్రమాలపై ఫేక్ వీడియోలు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## లైంగిక వేధింపులతో బాలిక ఆత్మహత్య

హైదరాబాద్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లో దారుణం జరిగింది. లైంగిక వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్యకు పాల్పడింది. ప్రేమ పేరుతో బాలికను శివ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా లైంగికంగా వేధించినట్లు తెలిసింది. వేధింపులు భరించలేక శాలిని ఉరి వేసుకుంది. పోలీసుస్టేషన్ లో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు.

## రేవంత్.. జాగ్రత్త

హైదరాబాద్, ఆగస్టు 2 (ప్రజాస్వరం) : బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు అవుతుందో లేదో కానీ మీరు అమెరికా వెళ్లి వచ్చే వరకు మీ సభ్యత్వం రద్దయ్యేలా ఉందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ముఖ్యమంత్రి బెదిరిస్తే భయపడే వాళ్ళు లేరని అన్నారు. సబితా ఇంద్రారెడ్డిని అవమానించిన సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు.



## సెక్రటేరియట్ వద్ద ఉద్రిక్తత

సచివాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. సెక్రటేరియట్ ముట్టడికి యత్నించిన మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సచివాలయం వైపు ర్యాలీగా వెళుతున్న పలువురు సర్పంచులను పోలీసులు అడ్డగించి అరెస్ట్ చేశారు.